www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 19 నవంబర్ 2023



శనగలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని కొండికందుకూరు రైతు భరోసా కేంద్రంలో సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, గ్రామ వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులో రైతులకు 40శాతం రాయితీతో కాక్ 2 శనగ విత్తనాలు బయోమెట్రిక్ విధానంలో శనగలను పంపిణీ చేశారు. 124 మంది రైతులు నమోదు చేయడం ద్వారా 147.60 క్వింటాల్ పంపిణీ చేశారు. ఖరీఫ్ పంట నమోదు ధ్రువీకరణ పత్రాలను 140 మంది రైతులకు పంపిణీ చేశారు. గ్రామ సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ వి చంద్రిక, గ్రామ సలహా మండలి అధ్యక్షుడు బొడపాటి వెంకటేశ్వర్లు, రైతులు బొడపాటి మాలకొండయ్య, పిర్ల మాలకొండయ్య, చిమట ప్రభాకర్ ,కొత్తపల్లి ప్రసాద్, పిర్ల రమాదేవి సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రకరకాల యాప్‌ల్లో నగదు చెల్లించొద్దు

-ఎస్‌ఇ వి.విజయన్



ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్తు వినియోగదారులు తమ సర్వీసులకు సంబంధించిన నగదు చెల్లింపులు ఏపి ఎస్‌పిడిసియల్ యాప్ లేదా గూగుల్ పే.. ఫోన్ పే వంటి ఖచ్చితమైన యాప్‌ల్లో మాత్రమే చేయాలని, ఎటువంటి పరిస్థితుల్లో ఇతరత్రా వాటిల్లో చెల్లించి మోసాలకు గురికావద్దని విద్యుత్తు శాఖ ఎ.ఈ వి.విజయన్ పిలుపు నిచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ బకాయిల పేరుతో వినియోగదారుల సొమ్మును కాజేస్తున్న ఆన్ లైన్ ముఠాల ఆగడాలు ఎక్కువైపోయాయన్నారు. విద్యుత్తు వినియోగదారులకు మీరు నగదు చెల్లించలేదని, ఈ కారణంగా సర్వీసును తొలగిస్తున్నట్లు సంస్థ నుంచి ఎటువంటి ఫోన్ కాల్ రాదని, వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విద్యుత్తు బిల్లులు చెల్లించకపోతే సంస్థ నుంచి సిబ్బంది నేరుగా ఇంటికి వచ్చి, వినియోగదారులకు నేరుగా తెలియజేసి అనంతరం కనెక్షన్ తొలగించడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ ముఠా సభ్యులు కొంత మంది వినియోగదారులకు కరెంటు బిల్లు బకాయిలు ఉన్నాయంటూ ఎస్ఎంఎస్ పంపించి డబ్బులు దోచుకుంటు న్నారన్నారు. ఈ ఆన్లైన్ మోసాలు చేసేవారు ఎలా ఉన్నారంటే ప్రప్రథమంగా ప్రజలకు మీ కరెంటు బిల్లు బకాయి ఉన్నారని, అందువల్ల కరెంట్ కట్ చేస్తున్నామని సందేశం పంపిస్తారన్నారు. దీనిపై ఏమైనా సందేహాలు ఉంటే ఎలక్ట్రిసిటీ అధికారి కి ఫోన్ చేయాలని ఆన్‌లైన్ ముఠా సభ్యులు సంబంధించిన ఒకరి ఫోన్ నెంబరును తెలియజేస్తారు. మరో సందేశం వస్తుందన్నారు. వాస్తవానికి బిల్లు చెల్లించి ఉన్నప్పటికీ ఇటువంటి సందేశం రావడంతో ఆందోళనకు గురై వెంటనే ఎస్ఎంఎస్ లో ఉన్న ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసిన వెంటనే ఫోన్ కాల్ చేసిన వ్యక్తి ఎలక్ట్రిసిటీ అధికారిగా పరిచయం చేసుకుంటారన్నారు. బాగా మాట్లాడుతూ మీరు భయపడాల్సిన పనిలేదు. మీరు నగదు చెల్లించే కరెంట్ బిల్ లింక్ పంపిస్తారని, ఆ లింక్ ద్వారా మీరు బిల్లు చెల్లించిన కొద్ది సమయానికి సైబర్ నేరగాళ్లు వెంటనే మన అకౌంట్ లోనే డబ్బులు ఖాళీ చేస్తున్నారు. డబ్బు కట్ అయిన తర్వాత మనకు బ్యాంకు నుంచి ఎస్ఎంఎస్ వచ్చినప్పుడు కానీ మనకు తెలిసే అవకాశం ఉండదు. తర్వాత బ్యాంకుకు పోయి ఫిర్యాదు చేసిన పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడు తుంది. తాజాగా ఈ తరహా చెల్లించి ఉన్నప్పటికీ ఇటువంటి ఎస్ఎంఎస్ రావడం మొదలైనట్లు తెలిపారు. అధికారులకు వచ్చే లింకులను ఓపెన్ చేయకుండా ఉండాలని అనుమానం ఉన్నప్పుడు వెంటనే తమ కార్యాలయాలకు ఫిర్యాదు చేయడం మంచిదన్నారు. ఏదో ఒక నెంబర్ నుంచి మీ కరెంట్ కనెక్షన్ కట్ చేస్తామని ఎస్ఎంఎస్ రాగానే తమ సిబ్బందిని సంప్రదించి నిజా నిజాలు తెలుసుకోవాలన్నారు. ఈ తరహా మోసాలు ఎక్కువగా ఉన్నాయని వినియోగదారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.

వామపక్షాల ఆధ్వర్యంలో 'ప్రపంచ శాంతి వర్ధిల్లాలి' సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక టౌన్‌హాల్ రీడింగ్ రూంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ.. ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ 'ప్రపంచ శాంతి వర్ధిల్లాలి' అన్న అంశంపై నేడు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలస్తీనా జాతి నిర్మూలన చేసే ఆధిపత్యం చేయాలన్న కుట్రపూరితమైన ఆలోచనతో ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం దుర్మార్గమైనదన్నారు. యుద్ధం పేరుతో ఆసుపత్రులపై దాడులు చేయడం, మహిళలు, చిన్నారులపై విచక్షణారహితంగా బాంబుదాడులు చేయడం అమానుషమన్నారు. ఈ చర్యలన్నింటిని ఖండిస్తూ ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ వామపక్ష పార్టీలు నిర్వహిస్తున్న ఈ సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

నేడు పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్స్ సంక్షేమ భవనంలో ఈ నెల 19వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పివిఎస్ మూర్తి, అధ్యక్షులు ఎం గౌస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో డిఏల బకాయిలు, పెన్షనర్స్ సమస్యలపై జిల్లా ట్రెజరీ అధికారులతో జరిగిన కో ఆర్డినేషన్ సమావేశ వివరాలపై చర్చ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంఎల్‌సి విఠల్ బాలసుబ్రహ్మణ్యం హాజరవుతున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని 60అడుగుల రోడ్డులో ఉన్న విద్యుత్ లో-ఓల్టేజ్ సమస్యను అధికారులు పరిష్కరించారు. గత కొన్నేళ్లుగా లో-ఓల్టేజ్ కారణంగా నివాస గృహాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శాసనసభ్యులు మహీధర్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు 60 అడుగుల రోడ్డులో నూతనంగా 100కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ వలన సాయి నగర్, 60అడుగుల రోడ్డులో ఉన్న గృహాలకు అంతరాయం లేకుండా సరఫరా అవుతుందని ఏ.డి.ఈ రాఘవేంద్ర, ఏ.ఈ నరసింహారావులు తెలిపారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు, పన్నులు తగ్గించాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

సహజ వనరులను విచ్చలవిడిగా దోపిడీ చేస్తూ ప్రకతి సంపదను హరిస్తూ కోట్ల రూపాయలు దోచుకుంటూ... ప్రజలపై చెత్త పన్ను తో పాటు కరెంటు బిల్లులు పెంచి బాదుతున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో పైసా పన్ను పెంచకుండా నెల్లూరును అభివద్ధి చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వం 100 శాతం ఇంటి పన్ను పెంచి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. అనిల్ కీ దమ్ముంటే ఇంటి పన్నులు పెంపు పై సీఎం ని ప్రశ్నించాలన్నారు. వైసీపీ చేసింది అభివద్ధి కాదనీ దోపిడనీ ఇంటి పన్ను దగ్గర నుంచి కరెంట్ బిల్, ఆర్టీసీ చార్జీలు దాకా పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రజల రక్తాన్ని వైసిపి ప్రభుత్వం పీల్చుకుంటుందన్నారు. కరెంట్ బిల్లులు పెంచి.. తెల్ల రేషన్ కార్డులను ప్రభుత్వం తొలగించి సామాన్య ప్రజలతో చలగాటమాడుతుందన్నారు. పెంచిన ఇంటి పనులు తగ్గించకపోతే ప్రజలతో కలిసి మహా ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా ఉన్న జగన్ సర్కార్ త్వరలోనే కూలిపోబోతోందన్నారు. ఇంటి పన్నులు పెంచకుండా అభివద్ధి ఎలా చేయాలో చంద్రబాబు పాలన చుస్తే తెలుస్తుందన్నారు. పెంచిన ఇంటి పన్నులు చెత్త పన్నును రద్దు చేయకపోతే ప్రజా ఉద్యమాలతో ప్రభుత్వానికి కళ్ళు తెరిపిస్తామన్నారు. పైసా పన్ను పెంచకుండా నెల్లూరు నగరాన్ని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అభివద్ధి చేశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదికే 100 శాతం ఇంటి పన్నులు పెంచారాని మండిపడ్డారు.. . కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భూవానేవార్ ప్రసాద్, పిట్టి సత్యనాగేవార్ రావు, ప్రశాంత్, జహీర్, కోకు మహేంద్ర రెడ్డి, పసుపులటి మల్లికార్జున్, తల్లూరి శశి కుమార్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోటంరెడ్డి

ప్రజల కోరిక మేరకు ఆలయ నిర్మాణాలు

ప్రజాశక్తి-పొదలకూరు: సర్వేపల్లి నియోజకవర్గం లో అభివద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలతో పాటు ప్రజలు కోరుకున్నచోట ఆలయాల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలం వరదాపురం గ్రామంలో టీటీడీ నిధులతో నూతనంగా నిర్మించిన వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ట , మహా కుంభాభిషేక మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకాణి స్వామి వారికి జరిగిన వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మడమనూరు గ్రామానికి చెందిన కలిచేటి బీమా శంకర్ శర్మ, తాటిపర్తి కి చెందిన చింతలపల్లి మురళి శర్మలు పూజా కార్యక్రమాలను జరిపించారు. ఈ కార్యక్రమంలో సమరత సేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి విష్ణు, వరదాపురం గ్రామంలోని శ్రీ సాయినాథ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మురళీ కష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఏ. గంగిరెడ్డి పొదలకూరు మండల కన్వీనర్ లక్కాకుల ఆనందరావు, వరదాపురం పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రజక గర్జన సభను జయప్రదం చేయాలి

ప్రజావక్తి-నెల్లూరు: వచ్చే నెల 3,4తేదీల్లో జరిగే రజక గర్జన సభను జయప్రదం చేయాలని ఎపి రజకవృత్తి దారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేరేళ్ల శ్రీనివాసులు, రేకులగుంట అంకయ్యలు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం రజకవృత్తిదారుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా రజకవృత్తిదారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడారు. రజక గర్జన సభలో రజక వృత్తిదారులను చైతన్య పరచుటకు, అవగాహన చైతన్య తాం గ తాం ల న ం తా డే వ ల్లి గ జా డెం లో జయప్రదం చేయాలని కోరారు. ప్రతి వత్తిదారు లందరికీ 50 సంవత్సరాలు పైబడిన వాళ్లకు పెన్షన్ ఇవ్వాలని, ఐరన్ చేసేవాళ్లకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో వడ్డెర సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్, నాయకులు నేరేళ్ల రమణయ్య, ఓడూరు కృష్ణయ్య, పందేటి సురేంద్ర,, కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

కాలువలకు మోటార్లు బిగిస్తే చర్యలు

-ఇరిగేషన్ డిఇ విజయ భాస్కర్ రెడ్డి..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పారుదల కాలువలకు మోటార్లు బిగించి నీటిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నీటి పారుదల (ఇరిగేషన్) శాఖ డిఇ విజయ భాస్కర్ రెడ్డి హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సాగు నీటి సలహా బోర్డు (ఐఏబి) సమావేశంలో తీసుకొన్న నిర్ణయం మేరకు పెన్నా డెల్టా ద్వారా రబీ సీజన్లో సాగునీరు, త్రాగునీటి అవసరాలకు నీటిని ఈ నెల 20వ తేదీన విడుదల చేస్తున్నట్లు తెలిపారు. రైతాంగం రాజకీయాలకు అతీతంగా సమైక్యంగా నీటిని వాడుకోవాలని ఆయన సూచించారు. పారుదల కాలువలకు మోటార్లు వాడితే కఠిన చర్యలు తప్పవని విజయ భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది వుండదని, క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి సూచనలతో, జిల్లా కలెక్టర్ సహాయ సహకారాలతో రైతుల అవసరాలను దష్టిలో పెట్టుకొని నీటి సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. నీటిని సక్రమంగా వినియోగం చుకునేలా ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. కాలువలకు విడుదల చేసిన నీటిని వధా కాకుండా సాగు, తాగునీటికి వినియోగించుకోవాలని సూచించారు. నీటి విడుదలకు సహకరించిన వ్యవసాయ శాఖ మంత్రి,కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు రైతుల తరపున విజయ భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో ఇరిగేషన్ ఈఈ నాగరాజు, డిఈ అనిల్ కుమార్ రెడ్డి, ఏఈ ప్రసాద్, ఏఓశిరీష సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న -ఇరిగేషన్ డిఇ విజయ భాస్కర్ రెడ్డి.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-లింగసముద్రం :పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు దారుణంగా ఉన్నాయని,విద్యాశాఖ ఉన్నతాధికారుల పనితీరు పట్ల రాష్ట్ర పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం ఉదయం 9.30గంటలకు ఆయన మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలల్లోని 6వతరగతి విద్యార్థులను పలు పశ్నలు అడగగంతో ఎక్కువ మంది సమాధానం చెప్పకపోవడంతో విద్యార్థులకు ఏమి చెబుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.జూమ్ మీటింగ్‌లో చెప్పిన పనితీరు మారకపోతే,ప్రభుత్వం ఎన్ని పథకాలు తీసుకొచ్చిన ఉపయోగం లేదన్నారు.డిప్యూటీ డిఇఓ శ్రీనివాసులు పనితీరు పట్ల ఆయన అసహనం వ్యక్తం చేసి వాలంటీర్ రిటైర్మెంట్ తీసుకోవాలని చెప్పారు.పాఠశాలలను తనిఖీ చేయకుండా ఏమి చేస్తున్నారని మందలించారు.మధ్యాహ్నం భోజనం రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు.బాత్‌రూము తలుపులు ఇంకా రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం ఆయన గంగపాలెం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.4వ తరగతి విద్యార్థుల పుస్తకాలను పరిశీలించారు.ఉపాధ్యాయుడు అశోక్‌ను,విద్యార్థులను అభినందించారు.3వతరగతి విద్యార్థులు సరిగ్గా రాయడం లేదని గమనించారు.మండలంలో పరిపాలన సక్రమంగా లేదని తగిన చర్యలు తీసుకోవాలని కందుకూరు సబ్ కలెక్టర్ శోభికను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన నాడు నేడు పనులను పరిశీలించారు.నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలన్నారు.ట్రైని కలెక్టర్ సంజనా సిన్హా ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.ఆర్‌జెడి, డిఇఒలపై ప్రశ్నల వర్షంఈ తనిఖీ సందర్భంగా విద్యావ్యవస్థ పనితీరు సరిగాలేకపోవడంతో ఆర్జేడి సుబ్బారావు,డీఈఓ గంగాభవానీలపై ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది ఏమైన నాసా సెంటరా..లేక రాకెట్ సెంటరా కష్టంగా ఉండటానికి ఉపాద్యాయులు ఎందుకు సరిగ్గా చదువులు చెప్పడం లేదో అంచనా వేయరా అని ఆర్జేడి సుబ్బారావు,డీఈఓ గంగభవానీలను ఆయన నిలదీశారు.మీ పరిధిలోని 7800 మంది ఉపాధ్యాయులతో మీరు రోజూ జూమ్ మీటింగ్,వీడిమో కాన్ఫరెన్సు పెట్టరా అని నిలదీశారు. ఉపాధ్యాయులను గాడిలో పెట్టకపోతే ఇంటికి వెళ్లాలని సూచించారు.కార్యక్రమంలో తహశీల్దార్ టి.ప్రసాద్,ఎంఈఓలు రవికుమార్,శివకుమార్, ఎంపిడిఓ శేషుబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ సాగర్, మొగిలిచర్ల హెచ్‌ఎం సూర్యప్రకాశ్‌రావు, ఎస్‌ఐ బాజీబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

మత్స్యకారుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని ముత్తరాశిపాలెంకు చెందిన మత్స్యకార సంఘం సభ్యుడు గుబ్బరబోయిన రమేష్ బాబు శుక్రవారం అర్థరాత్రి అనారోగ్యంతో మతి చెందారు. రమేష్ బాబు పార్థీవ దేహానికి మత్స్యకార సంఘం నాయకులు, సభ్యులు కలిసి నివాళులు అర్పించి సంతాపాన్ని తెలిపారు. మత్స్యకార సంఘం తరపున మట్టి ఖర్చులకు గాను 10'000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేసారు. రమేష్ బాబు మతి బాధాకరమని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని మత్స్యకార సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు తెలిపారు.తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శ. ఆర్థిక సహాయం మత్స్యకారుడు రమేష్ బాబు మరణ వార్త తెలుసుకున్న కందుకూరు టిడిపి ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు. తెదేపా నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు సానుభూతి వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే రమేష్ బాబు మతి చెందడం బాధాకరమని ఇంటూరి నాగేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు తెలిపారు. మతుడి కుటుంబానికి చేరొక పది వేలు ఆర్థిక సహాయం చేశారు. రమేష్ బాబు కుటుంబ సభ్యులను పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు వడ్డెళ్ల రవిచంద్ర, ముప్పవరపు వేణు పరామర్శించారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం నాయకులు, సభ్యులు రుద్రబోయిన నరశింగరావు, మోసంగి కోటేశ్వరరావు, కొండెబోయిన శ్రీనివాసులు, రుద్రబోయిన పోతురాజు, మోసంగి హరి, బైనీడీ నరేష్, రుద్రబోయిన రాజు, ఓగూరు రమేష్, గుబ్బరబోయిన రామరాజు, పంది రామారావు, చంద్ర, ప్రసాద్, అజయ్, బుజ్జి, శివ, బైనీడి రమేష్, ధనుష్, కార్తీక్, పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న దృశ్యం

మండప నిర్మాణానికి రూ.25 వేలు విరాళం

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పున : నిర్మాణం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 6 కోట్లతో జీర్ణోద్ధరణ జరిగింది. దేవాలయానికి అదనపు శోభ తెచ్చే విధంగా ఆలయం ముందు రూ.4 కోట్లతో అలివేటి మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి పిలుపుతో భక్తులు, దాతలు తమ శక్తి కొలది విరాళాలను సమర్పిస్తున్నారు. శనివారం కందుకూరు వాసి, ప్రస్తుత గుంటూరు నివాసి, విశ్రాంత కందుకూరు టి ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ సింగంపల్లి వెంకటేశ్వర్లు భార్య పద్మావతి వారి కుమారులు రవికుమార్, చంద్రశేఖర్ లు విప్పగుంట మాధవరావు ద్వారా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సమక్షంలో కమిటీ సభ్యులకు 25 వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మంచి రాజు మురళి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ ముందు అనివేటి మండపం నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సూరం వేణుగోపాల్ రెడ్డి, కొడాలి కోటేశ్వరరావు ఉన్నారు.

విరాళం అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు పరుగు పందేం

ప్రజాశక్తి-ఉలవపాడు: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా లయంలో శనివారం నాడు విద్యార్థులకు 100 మీటర్ల పరుగు పోటీలు నిర్వహించినట్లు గ్రంథపాలకులు డి కోటేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సాయి ఒలంపియాడ్ స్కూల్, సెయింట్ జోసెఫ్, సైంటిఫిటర్ లిటిల్ ఏంజెల్ పాఠశాలలకు చెందిన 242 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. వారి రోజువారి జరిగే పోటీలలో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల చివరి రోజున బహుమతి ప్రదానాలు అందజేస్తారని పేర్కొన్నారు. ఈ పోటీలకు న్యాయం నిర్ణయతలుగా కె.శివ నాగేశ్వరరావు, రమాదేవి, జీవనజ్యోతి, వై సాయి, వై రమేష్, సిహెచ్ రమేష్ రెడ్డి, డేవిడ్, ఈ పద్మ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగదు, బంగారం చోరీ

ప్రజాశక్తి-గుడ్లూరు: మండల కేంద్రమైన గుడ్లూరులో పాత రైస్ మిల్లు వెనుక భాగంలో ఉన్న మూడు గహాల్లో శనివారం మధ్యాహ్నం సమయంలో గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడి నగదు బంగారం వస్తువులు ఎత్తుకుపోయినట్లు బాధితుల బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గహాల్లో ఎవరూ లేని సమయం కనిపెట్టి సినిమా పకీలో దొంగలు మూడు గహాల్లోకి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడినట్లు చోరీ గురించి తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. చోరీ గురించి తెలుసుకున్న బాధితులు గ్రామాల నుంచి తిరిగి వస్తున్నట్లు సమాచారం. కర్పూరపు వెంకటేశ్వర్లు, కర్పూరపు సూర్య ప్రకాష్ మరో వృద్ధురాలు ఇంట్లో చోరీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. చోరీ జరిగిన తీరుపై పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చలివేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: అదానీ కష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అదానీ ఫౌండేషన్ శనివారం ముత్తుకూరు పంచాయతీ పరిధిలోని చలివేంద్రం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ వైష్ణవ్, అపోలో ఫౌండేషన్ టోటల్ హెల్త్‌కి చెందిన డాక్టర్ ఎం. గాయత్రి, డెంటిస్ట్ డాక్టర్ కళ్యాణ్, హోమియోపతి డాక్టర్ ఎం. సురేష్‌లు చిన్నారులు, పురుషులు, మహిళలు సహా 102 మందికి పైగా రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

రక్త దానం గొప్పది

ప్రజాశక్తి-కందుకూరు: టంగుటూరు మండలం, కొణిజేడు గ్రామానికి చెందిన షేక్ ఈశ్వరమ్మ అనే ఆమెకి హార్ట్ సర్జరీ నిమిత్తం రక్తం అత్యవసరంగా కావలిసి వచ్చింది. ఆ విషయాన్ని ఆమె బంధు వులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు.ఆ పోస్ట్ ను చూసి వెంటనే స్పందించిన కందుకూరు పోలీసు పెట్రోల్ బంక్ లో పనిచేసే కానిస్టేబుల్ రవి కందుకూరు నుండి ఒంగోలు వెళ్లి రక్తదానం చేశారు. కానిస్టేబుల్ రవి అవకాశం ఉన్నప్పుడల్లా రక్తదానం చేస్తూ ఉంటారు.రక్తదానం చేసిన కానిస్టేబుల్ రవికి పేషెంట్ బంధువులు కతజ్ఞతలు తెలియజేశారు.

రక్తదానం చేస్తున్న దృశ్యం

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 5వ రోజు విద్యార్థులకు కందుకూరు గ్రంథాలయాల అవశ్యకత గురించి వ్యాసరచన పోటీలు , మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీలు నిర్వహిం చారు. కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ దండోరా దాసు, గ్రంథ పాలకురాలు పి.నాగరజని, శ్రీ విద్య స్కూలు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

సిఎం జగన్ గద్దె దిగాలి

ప్రజాశక్తి-కందుకూరు

ఎస్ఐ ఉద్యోగ నియామకాలు సమర్థవంతంగా నిర్వహించలేని ఈ వైకాపా దద్దమ్మ ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలి అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఎస్ఐ ఉద్యోగ నియామకాల్లో కూడా కక్కుర్తి పడ్డ ప్రభుత్వం జగన్ ప్రభుత్వమని, నాసిరకం సెన్సార్లు వాడి అర్హులను అనర్హులుగా ప్రకటించారని, అర్హత లేని సెన్సార్ కంపెనీకి టెండర్ కట్టబెట్టి వారి వద్ద కమిషన్ల రూపంలో పెద్ద అవినీతి జరిగిందన్న అనుమానం అభ్యర్థులలో నెలకొని ఉందన్నారు. 2016-18 పోలీస్ నోటిఫికేషన్ లో హైట్ సరిపోయిన అభ్యర్థులు ఇప్పటి రిక్రూట్మెంట్లో హైట్ సరిపోలేదని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అనర్హులుగా ప్రకటించిన క్రమంలో 94 మంది నిరుద్యోగులు గత నోటిఫికేషన్ లో మేము ఎత్తు సరిపోయాం ఇప్పుడు ఎందుకు ఎత్తు సరిపోలేదని మళ్లీ మమ్మల్ని ఎత్తు కొలిచి పరీక్ష పెట్టాలని రిట్ దాఖలు చేయగా హైకోర్టు వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చి ప్రభుత్వం కు మొట్టికాయ వేసిందన్నారు.

ఎంఎల్‌ఎపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు

తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, టి.డి.పి నాయకులతో కలసి కొండికందుకూరు దగ్గరలో ఉన్న అర్బన్ జగనన్న లేఅవుట్‌ను పరిశీలించి, ఈ జగనన్న లేఅవుటుకు 13 ఎకరాలు సేకరించారని ఈ భూమి వాస్తవ రేటు 8 లక్షలు ఉంటే 13.5 లక్షలు అధిక మొత్తం చెల్లించి తద్వారా 1కోటి రూపాయలకు పైగా వైసిపి నాయకులకు లబ్ధిచేకూరేటట్లు శాసనసభ్యులు చేశారని, మా శాసనసభ్యులపై ఇంటూరి నాగేశ్వరరావు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నామని వైసిపి నాయకులు తెలిపారు. ఖండించిన వారిలో కందుకూరు మండల అధ్యక్షు గంగవరపు వెంకటరావు,వైసిపి జెసిఎస్ కన్వీనర్ చీమల వెంకట రాజా,ఎంపిపి ప్రతినిధి ఇంటూరి మాధవరావు,జెడ్‌పిటిసి ప్రతినిధి తోట్టెంపూడి శ్రీనివాసులు ఉన్నారు. వాస్తవంగా ఈ భూమికి వైసిపి నాయకులకు ఎలాంటి సంబంధమూ లేదు. ఈ లేఅవుట్ సేకరించిన 13 ఎకరాలు భూమి మీ పార్టీకి చెందిన ఎం.ఎల్.సి కంచర్ల శ్రీకాంత్ కుటుంబానికి చెందినది. ఈ భూమికి ప్రభుత్వం వారు చెల్లించిన నగదు మొత్తం ఎంఎల్‌సి తల్లిదండ్రులైన కంచర్ల రామయ్య , ధనలక్ష్మి, గార్ల బ్యాంక్ ఖాతాకు జమ చేయబడి ఉంది. మీకు దమ్ము, ధైర్యముంటే ఎంఎల్‌సి తల్లితండ్రులు బ్యాంక్ ఖాతాలను విలేకరులను తీసుకొని వెళ్లి పరిశీలించి ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీ పార్టీలో మీకు, ఎంఎల్‌సికి జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలో భాగంగా మీ పార్టీ వాస్తవాలు తెలుసుకోకుండా ప్రతి విషయాన్ని ఎంఎల్‌ఎకు ఆపాదిస్తూ విమర్శించటం మీ రాజకీయ అజ్ఞానంకు నిదర్శనమన్నారు.వాస్తవానికి ఈ లేఅవుట్ కందుకూరు పట్టణానికి దూరంగా ఉన్న విషయాన్ని గతంలోనే కొందరు. విలేకరులు ఎంఎల్‌ఎ దష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎం.ఎల్.ఎ అప్పటి కలెక్టరు, మున్సిపల్ ఉన్నత అధికారుల దష్టికి తీసుకొని వెళ్లారు. వారు వెంటనే జెసి స్థాయి. అధికారులను కమిటీ వేశారు. సదరు కమిటీ వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవటం జరిగింది. పట్టణవాసులకు పట్టణములో అందుబాటులో ఉన్న మరో 40 ఎకరాలు సేకరించి సుమారు 2500 మందికి ఇళ్ళపట్టాలు ఇచ్చి ఉన్నారు. ఇది కూడా నీవు తెలుసుకో. పట్టణంలో అందుబాటులో స్థలం లేని కారణముగానే ఇంటి స్థలము కొరకు అర్జీ పెట్టుకొన్న ఏ ఒక్క లబ్ధిదారుడు మిగలకూడదు అనే ఉద్దేశంతోనే ఇళ్ల స్థలములు ఇచ్చినారే తప్ప వైయస్‌ఆర్‌సిపి నాయకుల ఒత్తిడి ఏమిలేదని తెలియ చేస్తునామన్నారు.

చంద్రబాబును ప్రజలు నమ్మరు..

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నగరంలోని 29వ డివిజన్లో అభివద్ధి నిర్మాణ పనులను ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివద్ధికి మరో రెండు కోట్లు నిధులు మంజూరు చేస్తామన్నారు. చెప్పిన మాట నెరవేర్చిన వ్యక్తి సిఎం జగన్ అని ఆయన అన్నారు. పొరపాటున చంద్రబాబు అధికారంలోకి వస్తే 75శాతం సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నారు. రానున్న ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే రూరల్ నియోజకవర్గంలో జరుగు అరాచకాలను ఉక్కుపాదంతో అణిచివేసి ప్రజలకు ప్రశాంత సుపరిపాలన అందిస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు అండగా ఉండి తనకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చడంలో ప్రతిసారి మాట తప్పే చంద్రబాబును ప్రజల నమ్మవద్దని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాకుండా పొరపాటున చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా సంక్షేమ పథకాలు 75శాతం ఆగిపోవడం ఖాయమని ఈ విషయాన్ని ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రధ్యేయంగా ప్రజా సంక్షేమ లక్ష్యంగా అనేక ప్రజా సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. అన్ని సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేసి మహిళా సాధికారతను సాధించిన ఘనత కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతున్నారు



మాట్లాడుతున్న ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని 14 వార్డులో గడప గడప కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ సిసి రోడ్డు రూ.10 లక్షలతో నిర్మాణం చేపట్టబోయే సిసి రోడ్డుకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్స్ చీర్ల ప్రసాద్ యాదవ్, రాచూరు సత్యనారాయణ, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు బట్ట విల్సన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు విచ్చేశారు.

ఆస్పత్రిలో అన్నదానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నిత్య అన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో గత 7నెలలుగా నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం ఆత్మకూరు జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య పాల్గొని తనవంతు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, పలువురు అయ్యప్ప స్వామి మాలదారులు వైద్యశాలలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పలువురికి వంటకాలు వడ్డించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ తాను అయ్యప్ప స్వామి మాల ధరించిన తొలిరోజే నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి అందించే నిత్య అన్నదానం కార్యక్రమంలో పాల్గొని సేవ చేయడం తన అదృష్టంగా భావించానని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో చనిపోయిన పేదల అంత్యక్రియల కోసం పరమేశ్వర్ రెడ్డి అందిస్తున్న రూ.10వేల ఆర్థికసాయం చేస్తూ పేదలకు ఆపద్బాంధవుడుగా ఆదుకుంటున్నారని తెలిపారు. నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తాను అందిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో పాల్గొని తనవంతు సేవ చేసిన జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్యకు, ఇతర అయ్యప్ప స్వామి మాలదారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎఎంసి మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సెక్రటరీ నున్నా సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిరసన దీక్ష విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : విజయవాడలో 20, 21 తేదీలలో జరిగే 30 గంటల నిరసన దీక్షను విజయవంతం చేయాలని సిపిఐ రైతు సంఘం కార్యదర్శి ఎస్.కె.షాన్వాజ్ పిలుపునిచ్చారు. శనివారం ఇందుకూరుపేట సిపిఐ జెండా ప్రాంగణంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.కె.షాన్వాజ్ మాట్లాడుతూ కరువు కాటకాల నుండి ఆంధ్రప్రదేశ్‌ను కాపాడేందుకు రైతులకు మద్దతుగా విజయవాడలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు వెంటనే నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో 'ఆడుదాం ఆంధ్ర' వివరాలు నమోదు

ప్రజాశక్తి-కోవూరు : డిసెంబర్‌లో నిర్వహించనున్న 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలకు సంబంధించి పూర్తివివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే కార్యక్రమాన్ని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఫిజికల్ డైరెక్టర్లు చేపట్టారు. ఈ పోటీలకు సంబంధించి మండలంలో ఎంపిక చేసిన పాఠశాలల క్రీడా మైదానాల ఫొటోలు, వాటి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసే కార్యక్రమాన్ని సంబంధిత పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు చేపట్టారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు దేవిక ఉన్నారు.

"గడపగడపకు మన ప్రభుత్వం"

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని 12వార్డ్‌లో "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా 188వ రోజు శనివారం కావలి ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ 4సంవత్సరాల్లో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఆయన ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. వార్డు వైసిపి నాయకులు చేవూరు కిరణ్‌కుమార్, దావులూరు శాంసన్, అక్కిలిగుంట మాల్యాద్రి, చేవూరు చిన్న, వార్డు వాలంటీర్లు, తదితరులున్నారు.

2న కార్తీకమాస వనభోజనం

ప్రజాశక్తి-బిట్రగుంట : నందమూరి బాలకృష్ణ సైన్యం ఆధ్వర్యంలో డిసెంబర్ 2వ తేదీన కొండ బిట్రగుంటలో జరగనున్న కార్తీకమాస వనభోజనాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ ఆయన మాట్లాడుతూ జిల్లా నందమూరి బాలకృష్ణ అభిమానులు వైభవంగా నిర్వహించే పాల్గొనాలని అభిమానులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి బొట్ల సింగింకొట్టె మురళీమోహన్‌రావు, నారా శ్రీనివాసుల నాయుడు, కుంచాల శ్రీనివాసుల రెడ్డి, బోగోలు మండల టిడిపి కన్వీనర్ నాగేశ్వరరావు, మస్తానయ్య, వెంకటేశ్వర్లు, ఆవుల సురేష్, అశోక్, రావి దివాన్, పెద్దలు పాల్గొన్నారు.

హైవే రోడ్డు పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని కుర్రపల్లి వద్ద 167 బిజీ హైవే రోడ్డు పనులకు శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే డి.అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదిలోపు 167 బిజీ సంబంధించిన రోడ్డు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. సీతారామపురం నుంచి దుత్తలూరు వరకు 36 కిలో మీటర్లు రూ.364 కోట్లతో నిర్మించబోతున్నామన్నారు. రోడ్డు పనులు త్వరితగతిన కాంట్రాక్టర్ సహాలలో పనులు పూర్తిచేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి గురవా రెడ్డి కాంట్రాక్టర్ మండల సచివాలయం కన్వీనర్ సొసైటీ అధ్యక్షుడు రమణారెడ్డి, ఎస్ఐ, శ్రీనివాసులు రెడ్డి, కాంట్రాక్టర్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

'యోగివేమన'లో డిస్టెన్స్ ఎడ్యుకేషన్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని శ్రీ సిద్ధి సాయిరాం డిగ్రీ కాలేజీలో యోగివేమన యూనివర్సిటీ వారి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా పర్మిషన్ పొంది ఉందని అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆదేశాలు కరస్పాండెంట్ కె ఎస్ రాజు తెలిపారు. ఎంఎ- ఇంగ్లీషు, తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, జర్నలిజం, ఎం కామ్, ఎంబిఎ, బిఎ, బికాం, బిఎస్‌సి గ్రూపులకు అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. 9440540910, 8297013555 సంప్రదించాలన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-వరికుంటపాడు : అప్పుల బాధ భరించలేక గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని అశోక్ నగర్‌లో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ నాయబ్ శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు.. షేక్ కాజా మొహిద్దీన్(38) లారీని కొనుగోలు చేసి వాటికి కిస్తీలు కట్టలేక గ్రామ శివారులో ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడిని పంచనామా నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోని పార్లపల్లి గ్రామం వద్ద కేజీ వీల్స్ ఉన్న ట్రాక్టర్‌ను ఆటో ఢీకొన్న ఘటనలో పలువురికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు మేరకు.. పొలాల్లో నుంచి కేజీ వీల్స్ ఉన్న ట్రాక్టర్ వేగంగా రోడ్డుపైకి రావడంతో ట్రాక్టరును ఆటో ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. బాధితులు అన్నారెడ్డిపాలెం గ్రామానికి చెందిన వారిగా చెబుతున్నారు.

'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది'..

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని

ప్రజాశక్తి-సీతారామపురం

టిడిపి, జనసేన పార్టీలు కలిసి శని వారం మండలంలోని రంగాయుడు పల్లి నుండి బాలాయపల్లి గ్రామం వరకు 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' కార్యక్రమాన్ని పాదయాత్ర ద్వారా నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావు, జనసేన నియోజకవర్గ పరిశీలకుడు కొట్టు వెంకటేశ్వర్లు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భోగినేని కాశీరావు, జనసేన నాయకులు అల్లూరి రవీంద్రలతో కలిసి గుంతల రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బొల్లినేని రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారి కనీసం వాహనాలు తిరిగే అధ్వానంగా ఉన్నాయని, ఎక్కడా కూడా వైసిపి ప్రభుత్వం తట్టెడు మట్టి కూడా వేసింది లేదన్నారు. అప్పటి టిడిపి ప్రభుత్వం కావలి నుండి ఉదయగిరి మీదుగా సీతారామపురం వరకు 167బి నేషనల్ హైవే పనులకు కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ ఇంటికి వెళ్లి రోడ్డు నిర్మాణం కోసం అనుమతులు తీసుకొచ్చానని తెలిపారు. అదేవిధంగా 2015లో పామూరు దుత్తలూరు జాతీయ రహదారి అనుమతులు తీసుకు వచ్చి నిర్మాణం చేయించామన్నారు. ఆ విధంగా టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించామని, జాతీయ రహదారికి అవసరమైన భూములకు పది రెట్లు ధరలు రావడంతో రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. వెనుకబడ్డ ఉదయగిరి నియోజకవర్గానికి రెండు నేషనల్ హైవేలు తీసుకువచ్చానని తెలిపారు. అంతేకాకుండా నారా లోకేష్ మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో 37 లింకు రోడ్లను తీసుకొచ్చానన్నారు. అదుపల్లే ఉదయగిరి నియోజకవర్గంలో రహదారులు అభివృద్ధి చెందాయని తరువాత వైసిపి ప్రభుత్వం వచ్చిన ఈ నాలుగున్నర సంవత్సరాలలో గుంతలకు కనీసం రిపేరు చేసిన పాపాన పోలేదని, ఎంతసేపటికీ వైసిపి ప్రభుత్వం అప్పులు తీసుకురావడం బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాల ముందు వైసిపి జెండా ఎగురవేయడం దారుణమని త్వరలోనే జగన్ ముద్దుల పాలనకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన జోస్యం చెప్పారు. ఆనంతరం మారంరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ అల్లూరి వెంకట రమణ సోదరి వివాహ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి కలివేల జ్యోతి, సీతారామపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్యమ్మ, నాయకులు చంద్రా రెడ్డి, చెన్నకేశవులు, వెంకటేశ్వర్లు, జాషువా, రమేష్, శ్రీనివాసులు తదితరులున్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి జనసేన నాయకులు

ప్రజాశక్తి-కావలి : టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది" అనే కార్యక్రమాన్ని తుమ్మల పెంట రోడ్డులో శనివారం టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కావలి పట్టణంలోని తుమ్మలపెంట రహదారిపై, టిడిపి, జనసేన పార్టీ నాయకులు నిరసన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టి, తట్టెడు మట్టివేసి రోడ్డు వేయలేని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు తుమ్మల పెంటరోడ్‌లో గుంతలను చూపిస్తూ, నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, కాకి ప్రసాదరావు, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, ఎన్.శ్రీనివాసులు, రఫీ, పోతుగంటి శ్రీకాంత్, మక్కి శ్రీహరి, జనసేన నాయకులు పోబ్బసాయి విఠల్, మన్నెపల్లి రిషికేష్, తిరుమలశెట్టి శ్రీధర్, తోట శరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వే

మాట్లాడుతున్న జెడ్‌పి సిఇఒ చిరంజీవి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కులగణన సర్వే కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జెడ్‌పి సిఇఒ చిరంజీవి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ కులగణన 2023 డివిజన్ స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిసిఇఒ చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2023 కులగణన సర్వేను చేపడుతున్నట్లు తెలిపారు. 27వ తేదీ నుండి వారం రోజులపాటు ప్రతి కుటుంబంలో ఉన్న సభ్యులని అందరినీ కూడా కవర్ చేస్తూ ఈ సర్వే నిర్వహిస్తామన్నారు. దాంతోపాటు ఆర్థిక విషయాలు కావచ్చు.. చదువు పరంగా కావచ్చు.. సమగ్రంగా ఈ సర్వే నిర్వహించడం కోసం ఒక మొబైల్ యాప్ ద్వారా చేపడుతున్నట్లు తెలిపారు. 27వ తేదీ నుండి గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రతి ఇంటికి వచ్చి సర్వే నిర్వహిస్తామన్నారు. ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరుతున్నామన్నారు. ఈ సర్వేలో తీసుకునే కులానికి, క్యాస్ట్ సర్టిఫికెట్‌కు ఎలాంటి సంబంధం లేదని, విషయాలు మాత్రమే నోట్ చేసుకుంటామని తెలిపారు. అలా చేసుకుని క్యాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వడం జరగదన్నారు. అదేవిధంగా ఇప్పుడు తీసుకున్న సమాచారం ప్రభుత్వ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఇప్పుడు ఏదైతే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయో అవి యథావిధిగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వ విధానాలను తయారు చేయడం కోసమే 10 సంవత్సరాలకు ఒకసారి కులగణన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించి ఈ కులగణనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఆత్మకూరు ఆర్‌డిఒ కె.మధు లత మాట్లాడుతూ అధికారులు కులగణన సర్వేను ప్రతిష్టాత్మకంగా అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా బిసివెల్ఫేర్ అధికారి వై.వెంకటయ్య, డిఎల్‌డిఒ, మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, డివిజన్‌లోని అధికారులు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంలో దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలుకు చెందిన సాయి సేవకురాలు ఐశ్వర్య ఆదరణ కేంద్రంలో పిల్లలకు శనివారం దుస్తులు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐశ్వర్య మాట్లాడుతూ ఆదరణ కేంద్రం పిల్లలకు బట్టలు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, అనాథలకు అభాగ్యులకు తనవంతు సహకారం ఆదరణకేంద్రంకు ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, సాయి పూజిత, సుజిత్, సురేష్, ఆదరణ కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

జాయింట్ అకౌంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

ఆర్‌డిఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న విద్యా దీవెన పథకం కోసం కళాశాల విద్యార్థులు తల్లిదండ్రులతో జాయింట్ అకౌంట్ ఓపెనింగ్‌లో సమస్యలు ఎదురవుతు న్నాయని ఆత్మకూరు ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఆర్‌డిఒ మధులతను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం నిర్ణయం అమలులో బ్యాంకులు సహకరించడం లేదని, బ్యాంకులు అకౌంట్లో ఓపెన్ చేయకుండా విద్యార్థులను తిప్పుకుంటు న్నారని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు ఆర్‌డిఒకు తెలిపారు. బ్యాంకర్లతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆర్‌డిఒను కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కన్వీనర్ ఖాదర్ బాషా, కో కన్వీనర్ చక్రి, విద్యార్థులున్నారు.

పోలేరమ్మ సేవలో బొల్లినేని

పూజలు నిర్వహిస్తున్న మాజీఎంఎల్ఏ బొల్లినేని

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని పోకలవారిపల్లి గ్రామం లో 16వ తేదీ నుండి నిర్వహిస్తున్న పోలేరమ్మ సమేత పోతురాజు విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన గ్రామోత్సవంలో మండల టిడిపి నాయకుడు చింతల శ్రీనివాసులు ఆహ్వానం మేరకు మాజీ ఎంఎల్ఏ బొల్లినేని వెంకట రామారావు పోలేరమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా నియోజక వర్గ స్థాయిలోని టిడిపి, జనసేన, వైసిపిలకు చెందిన నాయకులు పలువురు అధికారులు పోలే రమ్మ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామోత్సవంలో పాల్గొన్న అతిథులకు చింతల శ్రీనివాసులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. శనివారం రోజున ప్రతిష్ట హోమాలు, విగ్రహ ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట పరిహారం, గోదర్శనం, జ్వాల దర్శనం, శిఖర కలశ కుంభాశ్యకం, పూర్ణాహుతి, మంగళహారతి తీర్థప్రసాదాలు మధ్యాహ్నం సీతారామచంద్రస్వామి కళ్యాణం అనంతరం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, జనసేన నియోజకవర్గ పరిశీలకులు కొట్టు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, టిడిపి నేత గాజులపల్లి చంద్రారెడ్డి, సీతారామపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్యమ్మ, పంచాయతీరాజ్ డిఇ సుబ్బారెడ్డి, జనసేన నాయకులు భోగినేని కాశీరావ్, అల్లూరి రవీంద్ర, పాల్గొన్నారు.

కులగణన శిక్షణకు షెడ్యూల్

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపట్టనున్న కులగణన శిక్షణ తరగతులకు షెడ్యూల్ ఖరారైనట్లు శనివారం ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో స్త్రీ శక్తి భవనంలో జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆదేశాలతో చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. 20న శకునాలపల్లి, అప్పసముద్రం, తిరుచులాపురము, నేలటూరు, మధ్యాహ్నం రెండు గంటలకు ఉదయగిరి-1, ఉదయగిర్-2, ఉదయగిరి-3, కొండయపాలెం కు శిక్షణ ఉంటుందని 21వ తేదీన ఉదయం మాత్రమే జి, చెర్లోపల్లి, వెంగళరావు నగర్, బండగానిపల్లి, కృష్ణంపల్లి శిక్షణ జరుగుతుందన్నారు. కావున సచివాల యం సిబ్బంది, వలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

స్కూళ్ల అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష

మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

ప్రజాశక్తి-ఉదయగిరి

పాఠశాలల అభివృద్ధి, ఆవాసప్రాంత ప్రణాళికలపై ఎంఇఒలు షేక్ మస్తాన్ వలీ, తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు గ్రామసభలు నిర్వహించి ఆ పాఠశాల అభివృద్ధికి కావాల్సిన వనరులు నిధులను గ్రామసభలో చర్చించి పాఠశాల అభివృద్ధికి ఆవాస ప్రాంత ప్రణాళికలలో చేయాని సూచించారు. 2024-25, 2025-26 విద్యా సంవత్సరంలోకి సంబంధించి పాఠశాలల అభివృద్ధికి ఏయే వనరులు అవసరమవుతాయి.. ఎంతనిధులు కావాలో.. సంబంధిత పాఠశాల అభివృద్ధి ఆవాస ప్రాంత ప్రణాళికలలో నమోదు చేయాలని పలు సూచనలు చేశారు. 23వ తేదీ లోపు గ్రామసభలు నిర్వహించి పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను పూరించి ఎంఇఒ కార్యాలయానికి అందజేయాలన్నారు.

ప్రజాశక్తి కొడవలూరు : పాఠశాలల అభివృద్ధికి సమగ్రంగా ప్రణాళిక రూపొందించుకోవాలని ఎంఇఒ పి.సుబ్రహ్మణ్యం సూచించారు. పాఠశాలల అభివృద్ధికి వార్షిక ప్రణాళిక బడ్జెట్‌పై మండలాల్లోని 80 ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఒ-1 జి.వసంత కుమారి మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు అభివృద్ధికి ఏం అవసరమో ముందుగా గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమానికి గండవరం హైస్కూల్ హెచ్‌ఎం జి.శ్రీనివాస్ రావు రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించారు. ఎంఇఒ-2 ఎన్.అంకయ్య, అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఇఒ-2 వై.చెంచులక్ష్మమ్మ తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.రాధారాణి, నరసింహ మూర్తి, వెంకటేశ్వర్లు నాయుడు, ప్రసాద్ రెడ్డి పలు సూచనలు చేశారు.

రూ.40వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నిత్య అన్నదాత, ఆపద్బాంధవుడు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు అంత్యక్రియల కోసం అందిస్తున్న రూ.10వేల ఆర్థికసాయం నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలో ఈ మధ్యకాలంలో మృతి చెందిన నాలుగు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.40వేలు దాతృత్వం చేసి తన దయార్ధ్ర హృదయాన్ని చాటుకున్నారు. 23వ వార్డు పరిధిలోని అల్లీపురం గ్రామంలో మృతి చెందిన గుజ్జుల సుబ్బారాయుడు కుటుంబానికి, అదే వార్డు పరిధిలోని ముస్లిం కాలనీకి చెందిన సయ్యద్ షకీలాబీ కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందించారు. 19వ వార్డు పరిధిలోని ఎసిఎస్ఆర్ కాలనీ పరిధిలో మృతి చెందిన గంధల్ల రమణయ్య అనే గిరిజనుడు కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం, ముస్లిం కాలనీలో ఇటీవల మృతి చెందిన షేక్.మస్తాన్‌బీ కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడు, 19వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జ్ కొండ వెంకటేశ్వర్లు తమవార్డు పరిధిలో మరణించిన పేదలకు ఆర్థికసాయం అందించిన దాత శ్రీ కంచి పరమేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మెప్మా ఆర్‌పిలు నాగదేవిక, జబీనా, శాంతి, అఖినో రాణి పాల్గొన్నారు.

'చింతల' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని పోకలవారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ ఆలయంలో చింతల శ్రీనివాసులు ఆహ్వానం మేరకు శనివారం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి పోలేరమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతల శ్రీనివాసులు శాలువాలతో దుగ్గిరెడ్డి గురవారెడ్డిని సత్కరించారు. ఆయనవెంట గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-విడవలూరు

గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విడవలూరు గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తిత్వ, క్విజ్ క్రీడాపోటీలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారి నిరూప మాట్లాడుతూగెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతుల సైతం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల లైబ్రేరియన్ వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : పుస్తక పఠన ద్వారా విజ్ఞానం సమూపార్జించుకోవడంతో పాటు క్రీడలలోనూ ఆసక్తి కనబరచాలని ఎంఇఒ జి.వసంతకుమారి సూచించారు. నార్త్ రాజుపాలెం కొడవలూరు ఉన్నత పాఠశాలలు కొడవలూరు గురుకుల పాఠశాల విద్యార్థులకు శనివారం వాలీబాల్ రంగవల్లులు క్విజ్ పోటీలు నిర్వహించారు. లైబ్రేరియన్ కె.రాజేశ్వరి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, ఖాదర్ భాషా, సుబ్బారావు, ఆదినారాయణరావు, షకీలా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని బ్రాహ్మణక్రాక శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా శనివారం హై స్కూల్ విద్యార్థులకు ఆటలు, పాటలు, వ్యాసరచన, కబడ్డీ, డ్రాయింగ్ వంటి వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 21వ తేదీన బహుమతులు అందజేస్తామని ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ ఎం.విజయలక్ష్మి తెలిపారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం గోపాలకృష్ణయ్య స్కూల్లో పుస్తకాలు ప్రదర్శనగా ఏర్పాటు చేసి విద్యార్థులు తల్లిదండ్రులు తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత విశ్రాంత ఉపాధ్యాయులు సిహెచ్ వెంకట నారాయణ పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీధర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, సురేఖ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల 5వ రోజున సైన్స్, టెక్నాలజీలకు సంబంధించిన పుస్తకాలను వికాస్ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ విద్యార్థులకు వివరించారు. మి సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, క్షిపణి శాస్త్రవేత్త అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. గ్రంథభాండాగారి నారాయణరావు ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-విడవలూరు

రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దాలని లక్ష్యంతో ఉపాధ్యాయుల తర్ఫీదు కోసం ఓరియంటేషన్ కార్యక్రమం చేపట్టింది. శనివారం మండలంలోని వావిళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కావలి డివిజన్ సంబంధించి 32 పాఠశాలల్లోని 42మంది ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు టిడిపి సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి మండల విస్తృతస్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు చింతనబోయిన బయ్యన్న పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఏ బొల్లినేని వెంకట రామారావు అధ్యక్షతన సమావేశం చెంచలబాబు గెస్ట్‌హౌస్‌లో జరుగుతుంద న్నారు. కార్యక్రమానికి మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

జాయింట్ అకౌంట్ ఉత్తర్వులు రద్దు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు తల్లి ఖాతాతో విద్యార్థికి కూడా ఉమ్మడిగా బ్యాంక్ అకౌంట్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ ఉత్తర్వులను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తుందని శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శ్రీహర్ష, పి.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు ప్రారంభం నుండి తల్లి ఖాతాలో నిధులు జమ చేస్తున్నారన్నారు. ఇప్పుడు కొత్తగా విద్యార్థిని కూడా చేర్చి జాయింట్ అకౌంట్ చేయడం వల్ల కొత్తగా వచ్చే ప్రయోజనం ఏమటని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి వి,నరేంద్ర, చరణ్, మనోజ్, కాశీవు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా యీ దిగువ కనబరిచిన ఒరిజినల్ డాక్యుమెంట్లు జెరాక్స్ తీసుకొని తిరిగి వచ్చే క్రమంలో ఎక్కడో పడిపోయినవి. ఎవరికైననూ దొరికినయెడల తెచ్చి ఇవ్వగలరు. ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

1. **తే23-10-2003 ది కూరపాటి చిన పెంచలయ్య** గారి పేరుతో **డాక్యుమెంటు నెం.12153/2003** స్థిరాస్తి విక్రయ పత్రం.
2. **తే18-05-2010 ది కూరపాటి కామేశ్వరమ్మ** గారి పేరుతో **డాక్యుమెంటు నెం.6401/2010** స్థిరాస్తి శెటిల్‌మెంటు పత్రం.

ఇట్లు
కూరపాటి కామేశ్వరమ్మ, భర్త లేట్ చిన పెంచలయ్య,
డోర్ నెం.26-1-1910, కొత్త డోర్ నెం.26-14-520, కొండాయపాళెం రోడ్డు, నెల్లూరు-524004.
సెల్: **96402 76276, 96400 40222.**

డాక్యుమెంటు పోయినది

తిరుమలరాజు సుమతి, భర్త **శ్రీనివాసరాజు,** నివాసం: డోర్ నెం.4-1-61, కోదండరామపురం, మహాలక్ష్మి గుడి వీధి, ఉస్మన్ సాహెబ్ పేట, నెల్లూరు -524002, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, అను నేను **షేక్.మహమద్ రఫీ,** తండ్రి లేట్ **షేక్.మొగలాలాలి** వద్ద నుండి **తేదీ: 06-07- 2022** న కొనుగోలు చేసిన ఖాళీస్థలం యెక్క రిజిస్టర్డ్ సేల్ డీడ్ **డాక్యుమెంట్ నెం. 9767/2022,** నేను మా ఇంటి వద్ద నుండి అన్నపూర్ణ అపార్ట్ మెంట్, బాలాజి నగర్ నెల్లూరు వద్దకు జెరాక్స్ కొరకు **తేది 10-11-2023** న వెళుతుండగా మార్గం మధ్యలో పై తెలిపిన ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. ఎవ్వరికైన దొరికిన యడల పై అడ్రస్సుకు లేదా క్రింది నెంబరుకు సంప్రదించగలరు. సెల్ : **7036363739**

లక్కీడ్రాలో చీరలు బహూకరణ

ప్రజాశక్తి-కావలి

ఎపిఎస్ఆర్‌టిసి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న డోర్ డెలివరీ మాసోత్సవాలలో భాగంగా శనివారం కావలి కార్గో కేంద్రంలో లక్కీ డిప్ నిర్వహించి ముగ్గురు విజేతలకు విలువైన ఫ్యాన్సీ చీరలను బహుకరించారు. పట్టణానికి చెందిన వస్త్రవ్యాపార ప్రముఖులు ఐ.వి.సుబ్బారావు లక్కీడిప్ నిర్వహించి విజేతలను ప్రకటించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అల్లూరుకు చెందిన బి.గురు మూర్తి, పట్టణానికి చెందిన యస్ రవికుమార్, ఆర్.మణి బహుమతులు పొందారు. మాసోత్సవాలలో భాగంగా కనీసం 4 పార్సెళ్లను బుక్ చేసిన వినియోగదారుల పేర్లలో ముగ్గురిని ప్రతీ శనివారం లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసి విలువైన బహుమతులు అందజేస్తామని డిపో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మేడం రామకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం.రమేష్‌బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్, ఉద్యోగసంఘ నాయకులు యస్కె యం మస్తాన్, వెంకటేశ్వర్లు, యస్కె కలాం, కె వి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐఎబి సమావేశానికి పోలీసు బందోబస్తు

ప్రజాశక్తి-నెల్లూరు : రబీ సీజన్‌లో జిల్లా రైతాంగం తమ పంట పొలాను సాగుబడి చేసుకొనేందుకు అవసరమైన నీటిని సరఫరా చేసేందుకు జిల్లా ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు సమావేశం ఇప్పటి వరకు ఎన్నడూ నిర్వహించని విధంగా వైసిపి ప్రభుత్వ హాయాంలో గట్టి పోలీసు బందోబస్తు నడుమ సాగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రతినిధులకు తమ గోడు వినిపించి పంటలు సాగుబడి చేసుకొనేందుకు అన్నదాతలు వస్తే వారిని పోలీసులు అడ్డుకోవడం పలు విమర్శలకు దారీ తీసింది. రైతులకు పోలీసులకు నడుమ తోపులాటలు, వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి. అంతటితో పోలీసులు ఆగకుండా రైతన్నలను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉంటే ఐఎబి సమావేశంలో పాల్గొన్న రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వెంకటగిరి ఎంఎల్‌ఎలు ఆనం రామనారాయణరెడ్డిలు ప్రభుత్వంపై భారీ స్థాయిలో విమర్శలకు దిగారు. రబీ సీజన్ ప్రారంభానికి ముందు జిల్లా అధికారులు ఐఎబి సమావేశం నిర్వహించి నీటి సరఫరాలకు నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా దానిని విస్మరించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ఇటీవల స్పందన కార్యక్రమంలో రైతులు వచ్చి ఆందోళన చేస్తే హడావిడిగా ఐఎబి సమావేశం నిర్వహించడం, రబీ సీజన్ ప్రారంభమైన రైతులు నాట్లు వేసుకొనే సమయం పూర్తియిన తరువాత సమావేశం నిర్వహించడం వల్ల రైతులకు ఈ ప్రభుత్వం చేసిందేమిటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజారక్షణ భేరీ పేరుతో నిర్వహించిన బస్సు యాత్ర ముగింపు సందర్భంగా విజయవాడలో నిర్వహించిన మహాసభకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. ఇజ్రాయిల్ సైన్యం పాలస్తీనాపై యుద్ధం చేయడాన్ని తప్పుబడుతూ వామపక్ష పార్టీలు నగరంలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాయి. అంతేకాకుండా ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అంటూ వామపక్ష పార్టీలు నగరంలో సదస్సుకు పిలుపునిచ్చాయి. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యార్థి దీవెన, వసతి దీవెన పథకాలకు తల్లులకు చెందిన బ్యాంకు ఖాతాలల్లో నగదు జమ చేస్తూ వచ్చింది. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలకు సంభందించిన నగదు జమ చేసేందుకు తల్లి బ్యాంకు ఖాతాతో విద్యార్థిని చేర్పించి ఇద్దరికి జాయింట్ అకౌంట్ ఉండాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు విడుదల కావడంతో బ్యాంకులన్నీ విద్యార్థులు, వారి తల్లులతో కిటకిటలాడుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు పలు విమర్శలకు దారి తీస్తుంది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పలు నిరసన కార్యక్రమాలు, అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మద్యం రేట్లను పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మద్యపాన ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- వీక్షణం

General Notice

కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు

S.O.P.No. 3/2023

1. **కంజుల వెంకట సుజాత**
2. **కంజుల నాగలక్ష్మి**
3. **కంజుల వెంకట ఫణీంద్ర రెడ్డి** - పిటిషనర్లు

Vs

Nil - రెస్పాండెంటు

అయ్యా :-

1వ పిటిషనరు గారి భర్త, 2, 3వ పిటిషనర్ల గారి తండ్రి గారు అయిన చనిపోయిన కంజుల రమణారెడ్డి గారికి చెందిన పిటిషను షెడ్యూలు దాఖలా 2 దావాల బాకీలు రాబట్టుకొనుటకు సదరు కంజుల రమణారెడ్డి గారి సక్సెసర్స్‌గా పిటిషనర్లను డిక్లేర్ చేసి సక్సెషన్ సర్టిఫికేట్ గ్రాంట్ చేయమని కోరి పై పిటిషను దాఖలు చేసివున్నారు. సదరు విషయమై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో **తేది: 28-11-2023** న పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల ఎవరికి ఎటువంటి అభ్యంతరం లేనట్లుగా భావించి పై పిటిషన్ తీర్మానించుదురు.

By Order of Court
V. Sridhar Naidu, B.Com., B.L.,
Advocate for Petitioners, Kandukur
Cell No: **98494 59336**

నోటీసు

ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
(ఫ్యామిలీ జిల్లా జడ్జి వారి కోర్టులో)
IA NO 1710/2023 OS NO 57/2015

సాదినేని శ్రీనివాసులు ...పిటీషనరు
వర్సెస్
పొడపాటి రమాదేవి ...రెస్పాండెంట్

To
పొడపాటి రమాదేవి భర్త రామయ్య హిందూ గృహిణి వయస్సు 45 సంవత్సరాలు డోర్ నెంబర్ 4-97-1, కొండ ముడుసు పాలెం గ్రామం, కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన పిటిషనరు పై తెలిపిన నెంబరు పిటిషన్ లో ఈ దావాలో Exparty డిక్రి ని setaside చేయించమని U/o 9 రూల్ 13 సిపిసి మరియు r/w94(E) &sec 151 cpc ప్రకారం దాఖలు చేసిన పిటిషన్ను పై కోర్టు వారి ఎదుట దాఖలు పరచుటలో జరిగిన1564 రోజుల ఆలస్యమును క్షమించమని సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసినాడు ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 1.12.2023 న ఉదయం 10.30 గంటలకు హాజరు పడి మనవి చేసుకోవలెను లేనియెడల మీ పరోక్షమందు పై పిటిషన్ను తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది: 18-11-2023

ఇట్లు
యం. అజయ్ బాబు
జి. రామమూర్తి
పిటిషనర్ తరపు న్యాయవాదులు ఒంగోలు

నోటీసు

ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
(ఫ్యామిలీ జిల్లా జడ్జి వారి కోర్టులో)
IA NO 1711/2023 OS NO 57/2015

సాదినేని శ్రీనివాసులు ...పిటీషనరు
వర్సెస్
పొడపాటి రమాదేవి ...రెస్పాండెంట్

To
పొడపాటి రమాదేవి భర్త రామయ్య హిందూ గృహిణి వయస్సు 45 సంవత్సరాలు డోర్ నెంబర్ 4-97-1, కొండముడుసు పాలెం గ్రామం, కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన పిటిషనరు పై తెలిపిన నెంబరు ఈ దావాలో ఆర్డర్ 9 రూల్ 13 r/w94(E) మరియు sec 151 cpc ప్రకారం తేది 27.07.2015 న పాస్ కాబడిన డిక్రీని రద్దు పరచమని (setaside) కోరుచూ దాఖలు పరిచి ఉన్నాడు. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్ననూ పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 1.12.2023 న ఉదయం 10.30 గంటలకు హాజరు పడి మనవి చేసుకోవలెను లేనియెడల మీ పరోక్షమందు పై పిటిషన్ను తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది: 18-11-2023

ఇట్లు
యం. అజయ్ బాబు
జి. రామమూర్తి
పిటిషనర్ తరపు న్యాయవాదులు ఒంగోలు